https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / మే 02 / 2023
https://vijayamdaily.com



(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్)

వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల కోసం వీరోచిత పోరాటం చేసి హక్కులను సాధించుకున్నారని, వారి పోరాట స్ఫూర్తితో కార్మిక, కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం పని చేస్తున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం ఖమ్మం నగరం 3టౌన్ మిర్చి మార్కెట్ వద్ద గల బీఆర్ఎస్ కేవీ సంఘం కార్యాలయంలో కార్మిక జెండాను మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అధ్వర్యంలో సుమారు 3వేల మంది మార్కెట్ కార్మికులకు ఏకరూప దుస్తులను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. నగరంలోని పలు చోట్ల బీఆర్ఎస్ కేవీ జెండాలను ఆవిష్కరించారు. మిగతా 2లో..

## కార్మిక, కర్షకుల సంక్షమమే

**మే డే ర్యాలీలో పాల్గొని మాట్లాడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

# ప్రభుత్వ లక్ష్యం

## రైతుల గోస పట్టించుకోని

# ముఖ్యమంత్రి కేసీఆర్

వర్షాలకు ధాన్యం తడిచి ముద్దవుతున్న చలించని బీఆర్ఎస్ ప్రభుత్వం

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతుల సమస్యలు తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు



(కూసుమంచి–విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు గారు పరిశీలించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు జరగడం లేదని రైతులు నాగేశ్వరరావు దృష్టి కి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతుందన్నరు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వర్షాలకు తడిచి మొక్కలొస్తున్న కేసీఆర్ కు చీమ కుట్టినట్లైన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. నష్టపరిహారం పేరుతో హడావుడి చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రైతు ఖాతాలో కూడా డబ్బులు జమ చేయలేదని రాయల ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే 2లో..




## అద్భుతం

మిగతా 2లో..

# ఈ స్టేడియం

- రూ.3.40 కోట్ల ఖర్చుతో అద్భుత నిర్మాణం
- అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన నిఖత్ జరీన్ పేరు నామకరణం
- చాలెంజ్ గా తీసుకుని నిర్మాణం చేసిన ఎమ్మెల్యే సండ్ర
- సండ్ర సేవలపై ప్రశంసలు

కల్లూరు మిని స్టేడియం విమర్శకుల ప్రశంసలను అందుకుంటుంది. అద్భుతం నిర్మాణం, నూతన హంగులతో స్టేడియంను నిర్మాణం చేయడంతో పలువురు క్రీడాకారులు, అభిమానులు ప్రశంసిస్తున్నారు.. ఖమ్మం జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా ఈ స్టేడియంను అద్భుతంగా నిర్మాణం చేశారు.. అంతే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాలో రాణిస్తున్న నిఖత్ జరీన్ పేరును ఈ స్టేడియంకు నామకరణం చేయడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ స్టేడియం నిర్మాణాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చాలెంజ్ గా తీసుకుని పనిచేశారు. అనుకున్న సమయంలోపే పనులు పూర్తి చేశారు. కల్లూరు మినిస్టేడియంపై విజయం ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం..

# కార్మిక, కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**



మిర్చి మార్కెట్ నుండి ర్యాలీగా పంపింగ్ వెల్ రోడ్, గాంధీ గంజ్, గాంధీ చౌక్, పీఎస్ఆర్ రోడ్, గుంటి మల్లన్న టెంపుల్ రోడ్, నయా బజార్ సెంటర్, జూబ్లీ క్లబ్, బ్రిడ్జి మీదుగా మయురి సెంటర్, ఓల్డ్ బస్ స్టాండ్, జడ్పి సెంటర్, ఇల్లందు సర్కిల్ నందు సభ, జమ్మిబండ, బోనకల్ %ఞ%-రోడ్, చర్చ కాంపౌండ్ మీదగా మిర్చి మార్కెట్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా ఇల్లందు సర్కిల్ నందు జరిగిన సభలో వారు మాట్లాడుతూ... కార్మికులు, కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలోని టి.ఆర్.ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నగరం విస్తరిస్తుంది, నగరంలో అద్భుతంగా రోడ్లు విస్తరించినం, ప్రయాణ సౌకర్యాలు పెంచినం, అనేక మందికి కార్మికులకు వివిధ రూపాల్లో ఉపాధి పెంచినం అని అన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి చేసినం, కార్మికులకు సౌకర్యాలు పెంచినం, సేవలను విస్తరించిన అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వెల్ఫేర్ బోర్డ్ ద్వారా కార్మికులకు ఎవరికైనా ప్రమాదం జరిగితే రూ.6 లక్షలు, ఇంట్లో పెళ్లి అయితే రూ.30 వేలు, ప్రమాదం జరిగితే ఆదుకుంటుందని అన్నారు. ఖమ్మం లో ఈఎస్ఐ ఆసుపత్రిని తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలను ఉచితంగా అందిస్తామని అన్నారు. వచ్చే ఆరు నెలలు ఆటో కార్మికులు నోరు తెరవాలసిన అవసరం ఉందన్నారు. మనం చేసుకున్న అభివృద్ధి గూర్చి వివరించాలని కోరారు. సంఘటిత, అసంఘటిత రంగాలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల సంక్షేమానికి సమానంగా కృషి చేస్తోందని వివరించారు. నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమానికి బోర్డు ద్వారా ప్రతి ఏడాది కోట్ల రూపాయల లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక జాతీయ అవార్డులను కైవసం చేసుకుందని, కార్మికులకు ఎక్కడి నుంచి అయినా ప్రభుత్వ సహకారం పొందే అవకాశం లభించిందన్నారు. దేశ ప్రగతికి పారిశ్రామిక అభివృద్ధి గీటురాయి అని ఇందులో కార్మికులు, శ్రమ జీవులే భాగస్వాములని ఆయన పేర్కొన్నారు. కార్మికులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని వెల్లడించారు. కేసీఅర్, కెటిఆర్ నాయకత్వంలో నా తెలంగాణ ఎనిమిదేండ్ల స్వరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సాక్షిగా అమెరికా తరువాత అంతర్జాతీయ కంపెనీలు తమ తమ వ్యాపార కార్యకలాపాలకు రెండవ కేంద్రంగా హైదరాబాద్ నగరాన్ని ఎంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానం తీసుకురావడం వల్ల అంతర్జాతీయంగా పేరొందిన కంపెనీలు మన వద్దకు వస్తున్నాయని, తద్వారా కార్మికులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతాప్రమాణాలతో కూడిన ఉపాధి, వేతనం లభిస్తోందన్నారు. ఈ విధంగా కార్మికులకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కార్మికుల సంపూర్ణ సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. మరోసారి కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, ఖమ్మం వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు హాజరైయ్యారు.

# అద్భుతం ఈ స్టేడియం

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 30(విజయంన్యూస్):**

జిల్లాలోని కల్లూరు లో నిర్మించిన మినీ స్టేడియం రాష్ట్రంలోనే మోడల్ స్టేడియం గా రూపుదిద్దుకుంది. క్రీడలకు అనుగుణంగా రీ డిజైన్ చేసి, తక్కువ ఖర్చుతో ఎక్కువ క్రీడలకు ప్రాంగణాలు ఏర్పాటుచేసి, జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దడం జరిగింది. రూ. 3.40 కోట్ల ఖర్చుతో ఇట్టి స్టేడియాన్ని నిర్మించారు. మినీ స్టేడియం ను రికార్డ్ సమయంలో అనగా 10 నెలల కాలంలో పనులు పూర్తి చేసి క్రీడాకారులకు అందించడం జరిగింది. బాక్సింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన తెలంగాణ కు చెందిన నిఖత్ జరీన్ పేరు, చిత్రపటంతో స్టేడియాన్ని ఆకర్షణీయంగా రూపుదిద్ది, క్రీడాకారులకు ప్రేరణగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మినీ స్టేడియంలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. జిల్లాలో మొట్టమొదటి కబాడ్డి ఇండోర్ మ్యాట్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. జాతీయ స్థాయి (2) బ్యాడ్మింటన్ వుడెన్, సింథటిక్ మ్యాట్స్ సౌకర్యం కల్పించారు. జిల్లాలో మొదటి సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోనే రెండవ 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశారు. రాత్రిపూట ప్రాక్టీస్ కు అనుకూలంగా లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడం జరిగింది. 4 ఇండోర్, 7 అవుట్ డోర్ క్రీడలకు అనుగుణంగా స్టేడియం నిర్మాణం జరిగింది. ఇందులో అథ్లెటిక్ ట్రాక్స్, బాస్కెట్ బాల్ సింథటిక్ కోర్టులు, ఫుట్ బాల్, క్రికెట్ టర్ఫ్ వికెట్, వాలీబాల్, ఖో ఖో, ఓపెన్ జిమ్ లు అవుట్ డోర్ లో, బ్యాడ్మింటన్, కబాడ్డి, టేబుల్ టెన్నిస్, చెస్ ఇండోర్ క్రీడలుగా ఉన్నాయి. కల్లూరు ఇండోర్ స్టేడియంలో 6 వేసవి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, బ్యాడ్మింటన్, కబాడ్డి, అథ్లెటిక్, వాలీబాల్, చెస్, టేబుల్ టెన్నిస్ క్రేడల్లో క్రీడాకారులకు శిక్షణ కు చర్యలు గైకొనబడ్డాయి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మినీ స్టేడియాన్ని ఉపయోగించుకొని, క్రీడల్లో నైపుణ్యం సాధించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా ప్రత్యేక చర్యలు చేపట్టుట జరుగుచున్నది. గ్రామీణ ప్రాంతాల యువతలో ఎంతో నైపుణ్యం ఉంది. అట్టి నైపుణ్యాన్ని శిక్షణ తో మెరుగ్గా తీర్చిదిద్దితే, మట్టిలో మాణిక్యాలు ఎన్నో వెలుగులోకి వస్తాయి. క్రీడలు మనిషి ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఉపయోగ పడతాయి. శారీరక దృఢత్వం క్రీడలతో కలుగుతుంది. ఆటలు బాగా ఆడటం వలన శారీరకంగా శ్రమ కలుగుతుంది. కాబట్టి ఎముకలు, కండరాలలో పెరుగుదల, మంచి రక్త ప్రసరణ, వయసుకు తగ్గ బరువు, అలాగే మెదడు , గుండె కూడా చక్కగా పనిచేస్తాయి. క్రీడలతో ఆరోగ్య సమాజం ఏర్పడుతుంది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి, నిధులు వెచ్చించి, జిల్లా కేంద్రాల్లోనే కాకుండా మండల కేంద్రాలు, గ్రామాల్లో తెలంగాణా క్రీడా ప్రాంగణాల ఏర్పాటు చేయడంతో పాటు, నియోజకవర్గాల్లో మినీ స్టేడియంల నిర్మాణానికి చర్యలు చేపట్టి, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తోంది.

# రైతుల గోస పట్టించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్



కానీ చేతల ప్రభుత్వం కాదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతుల ధాన్యం కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాయల నాగేశ్వరరావు తెలిపారు.

## పలువుర్ని పరామర్శించిన రాయల

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన గోళ్ళపూడి ఏడుకోండలు దశ దిన కర్మ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. అలాగే జుజ్జులరావుపేట గ్రామం అనారోగ్యంతో బాధపడుతు ఖమ్మం పట్టణంలోని జాగృతి హాస్పటల్లో చికిత్స పొందుతూన్న ముద్దిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు హాస్పిటల్ లో పరామర్శించారు. తురకగూడెం గ్రామంలో అనారోగ్యానికి గురైనా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమ్ము రోశయ్య ని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు..




# కార్మికుల పక్షపాతి మంత్రి పువ్వాడ

## సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్.

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ మున్సిపల్ కార్పొరేషన్ నందు మే డే సందర్భంగా భారత రాష్ట్ర తెలంగాణ యూనియన్ ఖమ్మం పట్టణ కార్యదర్శి బుర్రి వినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బి.ఆర్.ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,సిటీ లైబ్రరీ చైర్మెన్ మహ్మద్ అశ్రిఫ్ పాల్గొని బీఆర్టీయు జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు ఈ మేడే అని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఫలాలు అన్ని వర్గాలకి చేరుతున్న వేళ కార్మికుల జీవితాల్లో సరికొత్త వెలుగులు విరజిమ్మ లని ఆకాంక్షిస్తూ శమ,శక్తిని నమ్ముకున్న కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మిక లోకం లేకపోతే మనిషి జీవితంలో గాని,సమాజంలో గాని,కంపెనీల మనుగడ ఉండదని అన్నారు. కార్మికుల కష్టానికి తగిన ఫలితం ఇచ్చేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నో చట్టాలను అమలు చేస్తుందని తెలియజేశారు.ఎల్లప్పుడు కార్మికులందరికీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి సహకారం ఉంటుందని తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ కేవీ, బీఆర్టీయు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మాయాబజార్ స్కూల్ ఆటో అడ్డా నందు ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ టీయు భారత రాష్ట్ర తెలంగాణ యూనియన్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు సెక్రటరీ జ్యోతి, కిరణ్, తిరుమ్మల్ రెడ్డి, జావిద్, బాబు, సత్య, కరుణాకర్, లక్ష్మీనారాయణ, గుమ్మడి రమేష్, వెంకటేష్, గౌస్, ప్రసాద్, పృథ్వి, రాము, శ్రీను తదతరులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని పర్శిలించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్

### తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన పువ్వాళ

**(వైరా/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

వైరా మండల పరిధిలో పూసలపాడు,గౌండ్లపాలెం, నారపనేనిపల్లి ,మీదగా దాచపురం దాకా రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టినారు నిన్న కురిసిన వర్షానికి ధాన్యం పూర్తిగా తడిచి నీళ్ళపాలు అయిన ధాన్యాన్ని సోమవారం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ రాష్ట్రంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కెసిఆర్ రైతులపై కపట ప్రేమ వలపోస్తున్నరు రైతులు కష్టపడి అరుకలం పండిచిన పంటను సకాలంలో కొనకుండా కాలయాపన చేయడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసినది అదే అదునుగా దళారులు అలవసులవకు కొనుగోలు చేస్తున్నారు. ఈ కెసిఆర్ కి వాతావరణ పరిస్థితి తెలిసి కూడా కాలయాపన చేసినారు స్థానిక ఎమ్మెల్యే,వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్,చింతనిప్పు మాధవరావు, జనార్ధన్ రెడ్డి,షేక్ అఫ్జల్,నడిపి తేజవత్ స్వామి పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని సీపీఎం రాస్తారోకో

**ఖమ్మం-సూర్యపేట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించిన సీపీఎం నాయకులు**

**తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని**

**కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే తరలించాలని..**

**అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని...**

**తెలంగాణ రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హైవేపై ధర్నా...**

**జాయింట్ కలెక్టర్ హామీ తో ధర్నా విరమించిన రైతన్నలు..**



**(కూసుమంచి-విజయం న్యూస్)**

అకాల వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, పలు గ్రామాలలో అదనంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, తెలంగాణ రైతు సంఘం ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం-సూర్యాపేట నేషనల్ హైవేపై(జుజ్జుల్ రావు పేట గ్రామం దగ్గర) సుమారు గంటన్నర పైగా రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు, సిపిఎం నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం గ్రామాలలో ఐకెపి, సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు ఏ గ్రామాల్లో కూడా సొసైటీల, ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని, ఒకటి రెండు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన వాటి ద్వారా రైతుల పంటను కొనుగోలు చేయలేదని, దీంతో పలు గ్రామాల్లో ఎక్కడే పడితే అక్కడ ధాన్యం రాశులు కుప్పలు కుప్పలుగా కనబడుతున్నాయని, అకాల వర్షాలతో పంట మొత్తం తడిసి మొలకలు ఎత్తుతున్నాయని, దీంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని లేకపోతే గ్రామ గ్రామాన రైతులను సమీకరించి ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల అధికారులు, పోలీసు అధికారులు చెప్పిన ధర్నా విరమించని రైతు సంఘం నాయకులు..ఐకెపి, సొసైటీ పోలీస్ అధికారులు ధర్నా దగ్గరకు చేరుకొని ధర్నాను విరమించుకోవాలని పలుమార్లు రైతు నాయకులను, రైతులను పలుమార్లు కోరిన వారు ధర్నాను విరమించలేదు. జాయింట్ కలెక్టర్ హామీ తో ధర్నా విరమించిన రైతు సంఘం, సిపిఎం నాయకులు... జిల్లా జాయింట్ కలెక్టర్ హామీతో ధర్నా విరమణ. ఫోన్‌లో రైతు సంఘం నాయకులతో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో తక్షణమే సొసైటీలు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం కొనుగోలు చేస్తామని, అలాగే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని, ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేస్తుందని, అలాగే అదనంగా లారీలను సాయంత్రం వరకు ఏర్పాటు చేసి దాన్యం ను మిల్లులకు చెల్లిస్తామని ఫోన్లో రైతన్నా కు,రైతు సంఘం నాయకులకు జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు.దింతో నాయకులు ధర్నాను ఇరవైంప చేశారు. దీంతో రైతులు, రైతు సంఘం నాయకులు నాయకులు సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు,శీలం గురుమూర్తి, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు,బిక్కసాని గంగాధర్ ,మండల కమిటీ సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరావు, కర్ణబాబు, జానయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సభ్యులు వెన్ను ఉపేందర్ చీర్ల రాధాకృష్ణ పందిరి వీరారెడ్డి వెంకన్న, గడ్డం మురళి, లిక్కి లింగయ్య, వెంగళరావు, వేణు, జగదీష్ ,చక్రి, శీను, మండలంలోని పలు గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పిలుపు**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

మే డే స్ఫూర్తితో దేశ ఐక్యతకు విగాథం కలిగించే మతోన్మాద, కార్మిక వర్గ వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపడం ద్వారా మాత్రమే కార్మిక వర్గం హక్కులను, దేశాన్ని కాపాడుకోగలమని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం, సిఐటియు ఖమ్మం 3 టౌన్ కమిటీల ఆధ్వర్యంలో వివిధ యూనియన్ల జెండాలను 137 వ మేడే దినోత్సవం సందర్భంగా ఎగరవేయడం జరిగింది. ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్మిక వర్గం నినదించడం జరిగింది. అనంతరం ప్రదర్శనగా బోసు బొమ్మ సెంటర్ ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో భారీ బహిరంగ సభ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కొత్త హక్కుల కోసం కొట్లాడాల్సింది పోయి ఈ బిజెపి ప్రభుత్వంలో ఉన్న హక్కులను పరిరక్షించుకోవడం కోసం కార్మిక వర్గం కొట్లాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రిటిష్ కాలంలో పోరాడు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం నేడు తొలగించబడుతుందన్నారు. 8 గంటల పని దినం కోసం మరో చికాగో పోరాటాన్ని మన దేశంలో నిర్వహించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. మొత్తం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చి కార్మికులకు గుండెకాయ లాంటి అనేక అంశాలను తొలగించారన్నారు. మోదీ ప్రభుత్వం ఒకపక్క కార్పొరేట్ అనుకూల విధానాలు మరోపక్క మతోన్మాద చర్యలను రెచ్చగొడుతూ కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో ప్రజల



మధ్య చిచ్చు పెడుతూ వర్గ ఐక్యతను మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తుంద న్నారు. మనుధర్మం ఆధారంగా ప్రభుత్వ పాలన కొనసాగించాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాల ఫలితంగా రోజురోజుకీ అంతరాలు పెరిగిపోతున్నాయని, ఆకలి ఉన్నంతకాలం, సమస్యలు ఉన్నంతకాలం, అంతరాలు ఉన్నంతకాలం ఎర్ర జెండా ఉంటదని దీనిని ఆపడం ఎవరి తరం కాదని ఎర్రజెండా నీడన మేడే స్ఫూర్తితో ని మరొక్కసారి దేశమంతా కార్మిక వర్గం, అన్ని వర్గాలు గర్జించి దేశ రక్షణ కోసం పోరాటాలలోకి రావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గోంతులను సిబిఐ, ఈడి వంటి సంస్థలను ఉపయోగించి నిర్బంధాలకు గురిచేస్తుందన్నారు. ఎదురు తిరిగిన వారిని హత్యలు చేయడానికి కూడా వెనకాడడం లేదన్నారు. కావున రాజ్యాంగం కల్పించబడిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును స్వతంత్రంగా ఉపయోగించుకునే లాగా మేడే స్ఫూర్తితో ఐక్యతను చాటి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, పి.విష్ణు, తుషాకుల లింగయ్య టౌన్ నాయకులు బండారు యాకయ్య, వజినే పల్లి శ్రీనివాసరావు, ఎస్ కే సైదులు, ఎర్ర గోపి, యల్లంపల్లి వెంకట్రావు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, బండారు వీరబాబు, షేక్ ఇమామ్, ఎస్.కె బాబు, బజ్జూరి రమణారెడ్డి, పోతురాజు జార్జి, మద్ది సత్యం,వేల్పుల నాగేశ్వరరావు, యస్ కె ఖాశీం, గబ్బెటి పుల్లయ్య, రంగు హనుమంతచారి, అలివేలు తదితరులు పాల్గొన్నారు



# మేడే స్ఫూర్తిగా ఐక్య పోరాటాలకు సిద్ధంకండి

**మతోన్మాద శక్తులకు ఆర్టీసీలో స్థానం లేదు**

**కళ్యాణం వెంకటేశ్వరరావు,గడ్డం లింగమూర్తిల పిలుపు**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కార్మిక వర్గానికి రక్షణ కవచాలుగా ఉన్న కార్మిక చట్టాలు,హక్కుల రక్షణ కోసం సకల రంగాల కార్మికులతో మమేకమై,అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో ఆర్టీసీ కార్మికులు కూడా సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని,మతం పేరుతో కార్మికులను విచ్చనం చేసే శక్తుల పట్ల ఆర్టీసీ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఆర్టీసీ రంగంలో మతోన్మాద శక్తులకు స్థానం లేదని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో శ్వేతారుణ పతాకాన్ని కళ్యాణం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.మేడే వర్ధిల్లాలని,ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని,జోహార్ షికాగో అమరులారా, జోహార్, జోహార్ అంటూ నినదించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,పోరాట వారసత్వంగా,కార్మికుల త్యాగాలతో పునీతమై,కార్మికవర్గ ఐక్యతా నినాదాల హోరుతో అరుణారుణ పతాకం ప్రపంచవ్యాప్తంగా రెపరెపలాడే రోజు మేడే అన్నారు. మేడే స్ఫూర్తిగా ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,మన పూర్వీకులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు,హక్కుల రక్షణ కోసం,ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ,ఆర్టీసీలో కార్మికవర్గం అనేక సమస్యలను అనుభవిస్తూ తీవ్రమైన నిరాశా నిస్పృహలతో ఉన్నారని తెలిపారు.రోజురోజుకూ ఆర్టీసీ కార్మికులపై పని భారం పెరుగుతూ ఉందని, అదే సందర్భంలో కార్మికులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు అందక పోవడంతో కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. డిపో కమిటీ ప్రచార కార్యదర్శి పగిళ్లపల్లి నరసింహారావు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు డిపో కమిటీ కార్యనిర్వాక అధ్యక్షులు గుర్రం రామారావు డిపో కమిటీ ఉపాధ్యక్షులు హెచ్చు. బసవయ్య నాయకులు జాజుల నాగేశ్వరరావు కోశాధికారి గుగ్గిళ్ళ రోశయ్య,కొలిపాక శ్రీహరి,గాలి నాగేశ్వరరావు,బుగ్గవీటి లింగమూర్తి, సూదగాని రాములు, బాలాజి, జి.సత్యనారాయణ, చుట్టకుదుళ్ల రఘు, నవీన్, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులకై పోరాడుదాం !

**- కార్మిక చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాడుదాం!!**

**- సిపిఐఎం జిల్లా కార్యాలయంలో జరిగిన మేడే కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, మే 1(విజయం న్యూస్):**

సిపిఎం జిల్లా కార్యాలయంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా కార్యాలయం కార్యదర్శి ఆర్.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో తొలుత జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికా చికాగో నగరంలో పని గంటల తగ్గింపు కోసం సాగిన కార్మిక పోరాటం ప్రపంచానికంతా ఆదర్శంగా నిలిచిందని, ఆ పోరాట త్యాగాల ఫలితంగానే 8 గంటల పనిదినం సాధించబడిరదని ఆనాటి పోరాటాన్ని వివరించారు. ప్రస్తుత దేశ పరిస్థితులు మేడే స్ఫూర్తిని వర్తింప చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని వారికి రక్షణగా వున్న చట్టాలను రద్దు చేస్తూ, యాజమాన్య అనుకూల విధానాలతో కార్మికులపై దోపిడీకి పాల్పడుతున్నాయని, పనిభారాన్ని పెంచడంతోపాటు, 12 గంటల పని దినాన్ని రుద్దుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక లోకమంతా ఐక్యమై తిరుగుబాటుకు సిద్ధం కావాలన్నారు. వ్యవస్థపై దోపిడీవర్గం ఆధిపత్యం చెలాయిస్తూ శ్రమదోపిడీ చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా తిరగబడాల్సిన కర్తవ్యాన్ని ఈ మేడే గుర్తు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు లక్షల కోట్ల ప్రజల సంపద దోచిపెడుతూ, దేశ సంపదను పెంచుతున్న కార్మికుల పొట్ట కొడుతున్న పాలకవర్గ విధానాలను తీవ్రంగా ఖండిరచారు. రాజ్యాంగ లౌకిక స్ఫూర్తిని, సెక్యులర్ విలువలను తుంగలో తొక్కుతూ, మనువాదాన్ని తమ రాజ్యాంగంగా ప్రకటించుకుంటూ, హిందుత్వ శక్తులు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను, ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ, సంఘ స్వేచ్ఛను హరిస్తూ, మీడియా గొంతు నొక్కుతున్న మోడీ ఫాసిస్టు విధానాలను ఎదుర్కోవడమే మేడే స్ఫూర్తికి కొనసాగింపు అవుతుందని. ఇందుకు మనందరం ప్రతిన పూనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ , పార్టీ రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, పి.ఝాన్సీ మెరుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు కె.దేవేంద్ర, వై.శ్రీనివాసరావు, అఫ్జల్, మెరుగు రమణ, కోదాటి గిరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మే 3న నిరుద్యోగ బస్సు యాత్ర

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీఎంపీ పొంగులేటి**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర కు మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మద్దతు ప్రకటించారని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మిడతనపల్లి విజయ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మిడతనపల్లి విజయ్, జేఏసీ నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జేఏసీ చేస్తున్న పోరాటానికి మా యొక్క పూర్తి సహకారం ఉంటుందని, ఈ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రమంతట విద్యార్థులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి తేదీ 03 మే 2023 ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుంది అని కాబట్టి నిరుద్యోగ విద్యార్థులంతా విజయవంతం చేయాలని, పేపర్ లీకేజీ కి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని, టీఎస్పీఎస్సీ బోర్డులో ఉన్నటువంటి మెంబర్స్ అందరినీ తొలగించి, నూతన నియామక బోర్డును ఏర్పాటు చేయాలని, 2014 నుండి 2023 వరకు జరిగిన అన్ని నియామకాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగ విద్యార్థులకు ప్రతి నెల 5000 రూపాయలు నియామక ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఇవ్వాలని, యూనివర్సిటీల కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వ వెనక్కి తీసుకోవాలని, ప్రతి సంవత్సరం ఉద్యోగ భర్తీ క్యాలెండర్ విడుదల చేయాలని, అన్ని యూనివర్సిటీలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థి జేఏసీ



మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ తరపున రాష్ట్రమంతటా అన్ని యూనివర్సిటీలలో మరియు జిల్లా కేంద్రాలలోనూ నిరుద్యోగ విద్యార్థి సదస్సు నిర్వహించి విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై విద్యార్థులను చైతన్యవంతం చేసి, వారికి భరోసా కల్పిస్తామని, ప్రభుత్వం దిగివచ్చి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు రెడ్డి. శ్రీనివాస్ ముదిరాజ్, ఉరిబెండి. వెంకట్ యాదవ్, ఆంజనేయ ముదిరాజ్, కాంపాటి. వెంకట్ గౌడ్ వీర రాజు యాదవ్, మోహన్ నాయక్, వినోద్, రమేష్, జనార్ధన్ ముదిరాజ్, పులేందర్, రవి, కిరణ్, నవీన్, అశోక్, మహేష్ యాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు పెంపు పట్ల మంత్రి పువ్వాడ హర్షం..

**త్వరలోనే ఆర్టీసీ కార్మికుల జీతాలు కూడా పెంచాలని నిర్ణయించిన సిఎం..**

**కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. మే డే' కానుకగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,06,474 మంది పారిశుధ్య కార్మికులకు వేతనాలను నెలకు తలా 1,000 (వెయ్యి) రూపాయల చొప్పున పెంచాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయంను స్వాగతిస్తూ కార్మికలోకం పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. జిహెచ్ఎంసి, మెట్రో వాటర్ వర్క్స తో పాటు, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలల్లో పనిచేస్తూ ప్రస్తుతం జీతం అందుకుంటున్న పారిశుధ్య కార్మికులందరికీ నెల నెలా పెరిగిన వేయి రూపాయల వేతనం అదనంగా జీతంతో పాటు కలిపి అందుతుందని వారు తెలిపారు. పెరిగిన వేతనాలు తక్షణమే అమలులోకి వచ్చేలా ఇప్పటికే ప్రభుత్వంకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.'సఫాయన్న నీకు సలాం అన్న' అనే నినాదంతో పారిశుధ్య కార్మికుల కృషిని, త్యాగాలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని, ముఖ్యమంత్రి కేసీఆర్ వారి శ్రమను గుర్తించారని అన్నారు. రాష్ట్రంలో కష్టించి పనిచేసే ప్రతీ ఒక్క కార్మికుని సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. టీఎస్ ఆర్టీసి సంస్థ అభివృద్దే లక్ష్యంగా మరో ముందడుగు వేస్తూ త్వరలోనే రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల జీతాలు కూడా పెంచాలని నిర్ణయించామని, ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్థిక శాఖను సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు తెలిపారు. తెలంగాణ పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివృద్ధిని సాధించడంలో పారిశుధ్య కార్మికుల శ్రమ గొప్పదని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన పల్లెలు, పట్టణాలకు అవార్డులు రావడం వెనుక వీరి కృషి దాగి ఉన్నదన్నారు. పల్లెలు, పట్టణాల్లో నాటి, నేటి పరిస్థితులకు ఎంతో స్పష్టమైన తేడా ఉన్నదని, కార్మికుల కష్టసుఖాలను తెలుసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ వారి జీతాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వారికి అండగా నిలబడిందని అన్నారు. కార్మికుల కష్టాలు ఎరిగిన మహనీయుడు కేసీఆర్ గారికి రాష్ట్ర కార్మికుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.





## కార్మిక పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

**- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు**

**- ప్రతి కార్మికునికి శ్రామిక దినోత్సవ శభాకాంక్షలు**

**- పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

కార్మికులకు మేలు చేకూర్చిన పార్టీ ఏదైనా ఉన్నదంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని, కాంగ్రెస్ పార్టీ కార్మిక పక్షపాతి అని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తెలిపారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఐఎన్టీయూసీ మరియు ఇతర కార్మిక అనుబంధ సంఘాలకు శ్రామిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి ప్రభుత్వాలు కార్మికారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాలను పెంచుకునే పనిలో పడి కార్మిక రంగాన్ని విస్మరించాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తూ ఎన్నో పథకాలు, చట్టాలను రూపొందించి వాటిని అమలు చేసిందని తెలిపారు.నేడు ఎంతో మంది కార్మికులు కనీస వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఎనిమిది సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఉద్దేశించి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టలేదని అన్నారు. తమ హక్కుల కోసం రోడ్లపై ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో నే కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.




# తండ్రి కొలవుకై తనయుడి దీక్ష..

**డిమాండ్ సాధనలో కార్యదర్శులు**

**ములుగు/నూగురు వెంకటాపురం/మే1(విజయం న్యూస్):**

వెంకటాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్,ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ సాధనకై చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి 4వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలను పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు కొప్పుల కృష్ణారావుకు పూలమాలను వేసి ప్రారంభించారు. ఓ పంచాయతీ కార్యదర్శి ఐదేళ్ల కుమారుడు తండ్రి కొలవు క్రమబద్ధీకరణకై ఈ దీక్షలో కూర్చున్నాడు. ఆ బాలుడు కేసీఆర్ తాత మా నాన్నను రెగ్యులైజ్ చేయాలనే ప్ల కార్డు ను చేతబట్టి పంచాయతీ కార్యదర్శుల పోరులో పాలుపంచుకున్నాడు. ఈ సంఘటన అందరి మనసులను కలసి వేసింది. వారు చేస్తున్న పోరాటానికి సిపిఎం, సిఐటియు, ఏఐటియుసి సభ్యులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయబద్దమైన పోరాటానికి, డిమాండ్ కి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. క్రమబద్ధీకరణ విషయంలో విజయం సాధిస్తారని హితవు పలికారు. జిల్లా సలహాదారుడు సంజీవ్, జిల్లా కార్యదర్శి జనార్దన్ ఉపాధ్యక్షురాలు శృతి, కార్యదర్శి సురేష్, కోశాధికారి రాజా, ప్రవీణ్, సంతోష్, హేమంత్, మౌనిక, రాజకుమారి తదితరులు ఉన్నారు.



# అకాల వర్షానికి తడిచిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి:జారే

**చంద్రుగొండ మే 01(విజయం న్యూస్ ):**

మండల వ్యాప్తంగా అకాల వర్షానికి తడిసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని పొంగిలేటి నియోజకవర్గ అభ్యర్థి జారే ఆదినారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులు గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వారం రోజులు క్రితమే సొసైటీ వారు కాటా పెట్టి ఇప్పటివరకు ధాన్యాన్ని స్వాధీనం చేసుకోకపోవడంతో రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం మొత్తం తడిసి పోయాయని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, చాపలమడుగు ప్రసాద్, సంగుడి రాఘవులు, బన్నె నాగరాజు, రైతులు నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓ రేవతి...

**చంద్రుగొండ మే 01(విజయం న్యూస్ ) :**



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి రేవతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో గా విధులు నిర్వహించి, సాధారణ బదిలీలలో భాగంగా చంద్రుగొండకు బదిలీ అయ్యారు. నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జి రేవతిని మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు( దారా బాబు),సర్పంచ్ కుమారి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మేడ మోహన్ రావు, నల్లమోతు వెంకటనారాయణ, వంకాయలపాటి బాబురావు, సత్తి నాగేశ్వరరావు, భూపతి రమేష్, శ్రీను, శ్రావణ్, కలిసి అభినందనలు తెలియజేశారు. అధికారులకు, మండల ప్రజా ప్రతినిధులకు , నాయకులు సహకరించాలని ఆమె కోరారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అధికారులకు సూచించిన కలెక్టర్**



**ఖమ్మం, మే 01(విజయంన్యూస్):**

ప్రజా వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి, తగుచర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి, తనకు రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో వారసత్వంగా వచ్చిన భూమి ధరణిలో నమోదు కాలేదని అట్టి విషయంలో తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు పరిశీలన నిమిత్తం ధరణి ఓ.ఎస్.డి. ని ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంకు చెందిన షేక్ అఫ్జల్‌బీ తనకు సర్వేనెం. 235/ఆ లో 35 కుంటల భూమి కలదని అట్టి భూమికి సంబంధించి బ్లాక్ లిస్టులో చూపించడం జరుగుతుందని, అట్టి బ్లాక్‌లిస్టును తొలగించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంకు చెందిన ఇటికరాళ్ళ లెనిన్ తనకు గుండె జబ్బుచేసి తీవ్ర అనారోగ్యంకు గురికావడం వల్ల వైద్య చికిత్సం పొందుతున్నానని, తనకు దళితబంధు పథకం క్రింద మంజూరైన పాడి గేదెల నిర్వహణ సాధ్యం కానందువల్లన మరోక యూనిట్ మంజూరుకు, వందనం గ్రామంకు చెందిన నారపోగు ఉమాశేఖర్ తాను దళితబంధు క్రింద సెంటిఫిక్స్, సర్జికల్స్ యూనిట్‌కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అట్టి యూనిట్‌ను త్వరితగతిన మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి తగుచర్య నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఇ.డి.కి ఆదేశించారు. ఖమ్మం, 1వ డివిజన్ కైకొండాయిగూడెం నుండి బోడ రవికుమార్, కైకొండాయిగూడెం కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం క్రింద దేవుని మాన్యం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఐడిఓసి ప్రాంగణం వెనుక భాగాన పార్కింగ్ ప్రాంతంలో వాహనములకు షెడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి గురువారం ఐడిఓసి కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఉదయం 9.00 గంటలకు పరిసరాల పరిశుభ్రత క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. తమకు కేటాయించిన కార్యాలయ భవనాన్ని పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ప్రతి కార్యాలయాన్ని ఉన్నతాధికారులు సందర్శించి సిబ్బంది విధుల నిర్వహణ సమయపాలనను పర్యవేక్షిస్తారన్నారు. ఖమ్మం జిల్లాకు మంజూరు అయిన వైద్య కళాశాలలో 100 అడ్మిషన్లకు సంబంధించిన ప్రక్రియను, కల్పించవలసిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కారానికి కౌంటర్, అఫిడవిట్లు దాఖలు చేయడం, కేసు ముగిసే వరకు ఏస్థాయిలో ఉన్న సమాచారాన్ని పర్యవేక్షించాలన్నారు. అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఆర్.డి.ఓ రవీంద్రనాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు "గ్రీవెన్స్ డే"లో పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 58 దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి

**అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మే 1(విజయం న్యూస్):**



ప్రభుత్వ ఉత్తర్వులు 58 క్రింద ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకొన్న వారు, ఆయా స్థలాల క్రమబద్ధీకరణకు చేసుకున్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో అధికారులతో జీవో 58 క్రింద స్థలాల క్రమబద్ధీకరణ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమబద్దీకరణ కు కటాఫ్ తేదీ 2014, జూన్ 2 ఉండగా, ప్రభుత్వం అట్టి కటాఫ్ తేదీని 2020, జూన్ 2 కు పొడిగించినట్లు తెలిపారు. దీంతో 2020 జూన్, 2 వరకు నివాసం ఏర్పరచుకొని ఉన్నవారు క్రమబద్దీకరణ కు అర్హులవుతారని ఆయన అన్నారు. పొడిగించిన కటాఫ్ తేదీకి దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం ఏప్రిల్, 30 వరకు గడువు ఇచ్చినట్లు ఆయన అన్నారు. గతంలో కటాఫ్ తేదీ దాటిన వారి దరఖాస్తులు తిరస్కరణ కు గురయినట్లు, అట్టి దరఖాస్తుదారులు తిరిగి దరఖాస్తు చేశారన్నారు. కటాఫ్ తేదీ మార్పు తర్వాత అర్హులుగా ఉన్న వారిని గుర్తించి, వారు దరఖాస్తు చేసేవిధంగా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తుల పరిశీలన చేసి, 3,253 దరఖాస్తులను ఆమోదించి, 2,720 పట్టాల పంపిణీ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. క్రమబద్ధీకరణ కు వచ్చిన దరఖాస్తుల్లో 5,346 తిరస్కరణకు గురికాగా, క్రొత్తగా 3,404 గృహాలను గుర్తించినట్లు, సోమవారం వరకు మొత్తంగా 13,517 దరఖాస్తులు పరిశీలనలో ఉన్న ట్లు ఆయన అన్నారు. అర్హులైన వారికి త్వరితగతిన పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్ర నాథ్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ రెవిన్యూ శాఖ సూపరింటెండెంట్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

**ప్రతి ధాన్యం చివరి గింజను కొనుగోలు చేస్తాం**

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మే 1(విజయం న్యూస్):**

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 230 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 197 కొనుగోలు కేంద్రాల ద్వారా 21,513 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 17,953 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులలోని బియ్యం భారత ఆహార సంస్థ గోడౌన్లలో అన్లోడ్ కు కొంత జాప్యం జరుగుచున్నందున, రైస్ మిల్లుల్లో స్థలాభావం వల్ల ధాన్యం సేకరణలో కొంత ఇబ్బంది కలుగుతున్నట్లు, ఇట్టి సమస్యను అధిగమించి, ధాన్య కొనుగోలు వేగవంతం చేస్తామని ఆయన అన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్ కప్పుకోవాలని, ధాన్యం తడిస్తే ఆరబెట్టుకోవాలని ఆయన తెలిపారు. రైతులు కొంత ఓర్పు వహించి, సంయమనం పాటించాలని, అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు. కొనుగోలుకు కాస్త ఓపిక పెట్టాలని, ప్రతి రైతు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు.

## ఏన్కూరు నూతన ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకుల

**ఏన్కూరు మే 1 (విజయం న్యూస్)**

ఏన్కూరు పోలీస్ స్టేషన్ కు నూతన లిసబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బాధావత్ రవి కుమార్ ని, ఏన్కూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్‌లి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, గార్లఒడ్డు దేవస్థాన చైర్మన్ భుక్యా చందులాల్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ భుక్యా లాలు నాయక్, సర్పంచులు భుక్యా శివ నాయక్, భుక్యా కాంతి బాలాజి, బాణోత్ క్రిష్ణ ప్రియ శ్రీకాంత్, గుగులోత్ ప్రసాద్, బాణోత్ గంసీ వీరు, ముక్తి లక్ష్మీ నారాయణ, మండల నాయకులు కట్టా సత్యనారాయణ, భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, భుక్యా రామా, భుక్యా బాలక్రిష్ణ, కడియాల సుధాకర్, గోవింద రావు, వెంకటేష్, నన్నేఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్ల ఇక్కట్లు

**- భారంగా మారుతున్న కుటుంబ పోషణ**
**- రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి**

**ఏన్కూరు. మే 1 (విజయం న్యూస్)**

మండల తాసిల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్లకు 6 నెలల గా జీతాలు రాక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. . 2018లో రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ విధానంలో ఏజెన్సీల ద్వారా నియమించింది. బీటెక్ కంప్యూటర్ చేసిన వారు, డిగ్రీలో కంప్యూటర్ చేసిన వారిని రాష్ట్రవ్యాప్తంగా 700 మందిని నియమించింది. అప్పట్లో నెలకు 9900 వేతనం చెల్లించగా ప్రస్తుతం 11000 చెల్లిస్తున్నారు. గత ఏడాది నవంబర్ నుండి ఈ ఏడాది ఏప్రిల్ వరకు జీతాలు లేక ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయి. ఉదయం నుండి ధరణి లో రిజిస్ట్రేషన్లు, ల్యాండ్ రికార్డులను ఆన్లైన్ చేయటం, ఆన్లైన్లో ఇబ్బందుల వల్ల ఒక్కోసారి రాత్రి 8 నుండి9 గంటల వరకు కూడా పనిచేయాల్సి వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్ లందరూ ఆందోళన చేయడానికి నిర్ణయించగా ఆందోళన చేస్తే మీ ఉద్యోగాలు ఊడగొడతామని అధికారులు చెప్పడంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం కాలేక, పని చేస్తున్నా ఉద్యోగానికి జీతాలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఇప్పటికైనా స్పందించి ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతున్నారు.



## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు టిడిపి మద్దతు

**ఏన్కూరు. మే 1(విజయం న్యూస్)**

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఏన్కూరు లో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మె కు సోమవారం మండల టిడిపి నాయకులుమద్దతు తెలిపారు. సమ్మె దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు కోరారు. అనంతరం ఆ పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల , ఆరెం రామయ్య, తోట రామచంద్రయ్య, కాంతయ్య, వేణు, ఆళ్ల చిన్న సుబ్బారావు,వేముల రమేష్, జనార్ధన్, కాంతయ్య, వేణు, కోపెల రామారావు తదితరులు పాల్గొన్నారు

# మన్యంలో ఎగిరిన ఎర్రజెండా

**ములుగు/నూగురు వెంకటాపురం/ మే1(విజయం న్యూస్):**



వెంకటాపురం ఏజెన్సీలో 138వ మే 'డే' వేడుకలను సిపి(ఐ)ఎం, సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోనూ, పలు గ్రామాలలోనూ ఎర్రజెండాలు రెపరెపలాడాయి. సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు గ్యానం వాసు మాట్లాడుతూ.. చికాగోలో చిందిన కార్మికుల రక్తానికి ప్రతిఫలమే నేడు కర్షకుల కు పని సమయం తగ్గించడం అన్నారు. ప్రాణ త్యాగాలు చేసిన కార్మికుల జ్ఞాపకార్థమే మేడే దినోత్సవం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అలాంటి మేడే రోజును స్మరించు కుంటుంటే కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులను హరించే విధంగా లేబర్ చట్టాలు, లేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. సర్వోన్నత న్యాయస్థానం కార్మికులకు వెలువరించిన తీర్పును దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో కార్మికులంతా సంఘటితమై హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ఉపాధి పనులకు పేదలను దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.ఉపాధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, పని దినాలను పొడిగించాలని డిమాండ్ చేశారు. పేదల నడ్డి విరిసే విధానాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ మాట్లాడుతూ.. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అన్నారు. కర్షక కార్మికులందరూ హక్కుల కోసం ఐకమత్యంగా పోరాడాలన్నారు. దేశంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం పాలిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పొట్ట కొట్టే ప్రభుత్వాలపై తిరగబడాల న్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, 57 సంవత్స రాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పిటిసి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వంకా రాములు, సిపిఐ మండల కార్యదర్శి బాలకృష్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కట్ల నరసింహాచారి, ఏఐటీయూసీ సభ్యుడు కొండయ్య,గుండమల్ల ప్రసాదు, చిట్టెం ఆదినారాయణ, క్రాంతి, రాజు, వాయిలాల పోషాలు, శ్రీకాంత్, కోకిల మాణిక్యం, మీనా కుమారి, కృష్ణకుమారి, రాజేశ్వరి, సత్యం, సాంబి, విజయ కుమార్, వెంకయ్య ,రాజేష్, సీతారాములు, హమాలీ కార్మికులు, అంగన్వాడి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

**భాజప మండల అధ్యక్షులు వెంకట రామారావు.**

**తల్లాడ మే 01 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని రేజర్ల, అంజనాపురం, మిట్టపల్లి నూతనకల్ బిల్లుపాడు తదితర గ్రామాలలో గత 15 రోజుల నుండి వరి కోతలు కోస్తూ రైతులు కల్లాలలో వడ్లు ఎండ పెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను కొర్రీలు పెట్టకుండా కటింగులు చేయకుండా తక్షణమే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు డిమాండ్ చేశారు, బిల్లుపాడు లోని కొనుగోలు కేంద్రాన్ని దర్శించి రైతులకు సంఘీభావాన్ని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి యాసంగి వరి వేయమని చెప్పి పంట పండిన తర్వాత కొనుగోలు విషయంలో కొనుగోలు చేయకుండా మీనవేషాలు లెక్కిస్తుందని అన్నారు,ఈ ప్రభుత్వానికి రైతులను మోసం చేయటమే ధ్యేయంగా పెట్టుకుందని అన్నారు గత నెల క్రితం కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు స్వయానా ముఖ్యమంత్రి ప్రకటించిన నష్టపరిహారం ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు తక్షణమే నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు, తల్లాడ మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాల వల్ల కోతకొచ్చిన వరి పంటలు తీవ్రంగా పడిపోయి నేలకరిసి వడ్లు రాలిపోయి రైతులు నష్టపోయారని తెలిపారు ఇలా నష్టపోయిన పొలాలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి లెక్కించి నష్టపరిహారాన్ని ఇవ్వాలని భాజపా డిమాండ్ చేస్తుందని అన్నారు,

## మూడు నుంచి గార్ల ఒడ్డులో వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఏన్కూర్, మే 1 (విజయం న్యూస్)**



మండల పరిధిలోని గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈనెల 3 నుంచి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇవి తొమ్మిదవ తేదీ వరకు జరగనున్నాయి. నాలుగున గరుడ విగ్రహానికి అభిషేకం, ఐదున సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం, ఆరున తీరు వీధి సేవ, ఏడున చక్రతీర్థం, 9న నవ చండి పారాయణం, చండీ హోమం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ మేనేజర్ ఎన్ శేషయ్య అర్చకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరుతున్నారు.

## మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీపీ

**తల్లాడ మే01 (విజయం న్యూస్)**



మండలంలో సోమవారం ఉదయం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పలుచోట్ల వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్త వెంకటగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులను ఆయన కోరారు. తల్లాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం మండల సీనియర్ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ (కుమారుడు కొమ్మినేనివంశీకృష్ణ-మమత దంపతుల కుమార్తె) మనమరాలు షణ్ముఖ ప్రియా పట్టు వస్త్రాలంకరణ వేడుకకు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నతమైన స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గి దేవర వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,అంబేద్కర్ నగర్ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు,రైతులు పాల్గొన్నారు.